# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన–6 తేదిః 12.9.2014.

తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక నిర్వహించిన విద్యుత్ శాఖ ఉద్యోగులు మరోసారి స్పూర్తి దాయక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించినందుకు ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఇంక్రిమెంట్ మొదటి నెల మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించాలని నిర్ణయించారు. తమకు ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు కృతజ్ఞత్తలు తెలిపేందుకు ముఖ్యమంత్రి  కె.చంద్రశేఖర్‌రావును విద్యుత్ శాఖలోని జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు కలిశారు.  ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చూపించిన చిత్తశుద్ధి, చొరవను ప్రస్తుతం విద్యుత్ విషయంలో కూడా చూపించాలని కోరారు.  విద్యుత్ శాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులందరిని పర్మనెంట్ చేస్తామని హామినిచ్చారు.  తమకు తెలంగాణ ఇంక్రిమెంట్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు మొదటి నెల ఇంక్రిమెంట్ మొత్తం రూ. 3 కోట్లను ముఖ్యమంత్రి సహాయ నిధికే విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ జేఏసి చైర్మన్ ఎన్.పద్మారెడ్డి, కన్వీనర్ సుధాకర్ రావు, కో చైర్మన్ ఇ. శ్రీధర్, వైస్ చైర్మన్ యమ్.అశోక్‌కుమార్, పి.బీసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం